# బలగం BALAGAM TV

BALAGAM TV DIGITAL NEWS PAPER | balagamtv100@gmail.com

హైదరాబాద్ ఆదివారం 04 మే 2025 | www.balagamtv.com | పేజీలు 4


## చర్లపల్లి రైల్వే టెర్మినల్ వద్ద కూలిన ప్రవేశ ద్వారం రేకులు

బలగం టీవీ, హైదరాబాద్ బ్యూరో



చర్లపల్లి రైల్వే టెర్మినల్ వద్ద తప్పిన ప్రమాదం.. గాలి దుమారానికి నూతనంగా నిర్మించిన చర్లపల్లి రైల్వే టెర్మినల్ ప్రవేశ ద్వారం రేకులు కూలిపోయాయి. దక్షిణ భాగం నిర్మించిన ప్రధాన ముఖద్వారం వద్ద రూఫింగ్ షీట్లు కింద పడిపోయాయి. ఈదురుగాలులతో కూడిన వర్షం వల్ల ప్రధాన ముఖద్వారం పైకప్పు భాగాలు ఒక్కసారిగా ఊడిపోయాయి. ఆ సమయంలో అక్కడ ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పింది.

### 105 ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటుకు

## రూ.21 వేల కోట్లు

- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క
- ఖమ్మం జిల్లా బోనకల్ మండలం లక్ష్మీపురంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌కు శంకుస్థాపన



బలగం టీవీ, హైదరాబాద్ బ్యూరో

దేశం గర్వించే స్థాయిలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్‌ను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్నదని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. రాష్ట్రంలో 105 ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.21 వేల కోట్లు మంజూరు చేసిందని వెల్లడించారు. ఖమ్మం జిల్లా బోనకల్ మండలం లక్ష్మీపురం గ్రామంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ భవన నిర్మాణానికి శనివారం భూమి పూజ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమా వేశంలో ఆయన మాట్లాడారు. అద్భుతమైన మేథస్సుతో సమాజానికి మానవ వనరులను అందించాలన్నదే ఈ స్కూల్స్ ఉద్దేశం అని అన్నారు. సానపట్టిన వజ్రాల్లాగా తయారుచేసి ప్రపంచానికి జ్ఞానాన్ని అందించేలా స్కూల్స్‌ని డిజైన్ చేస్తామని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రజల నుంచి పెద్ద ఎత్తున డిమాండ్ రావడంతో విద్యార్థుల భవిష్యత్తే తమ బాధ్యతగా భావించి.. అదనంగా మరో 47 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసేందుకు నిర్ణయించినట్టు చెప్పారు. ఈ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియంలో అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన విద్యను అందించడంతో పాటు విద్యార్థులకు క్రికెట్, ఫుట్‌బాల్ అవుట్‌డోర్, ఇండోర్ ఆటలకు సంబంధించి క్రీడా ప్రాంగణాలు ఉండేలా దాదాపు 25 ఎకరాల్లో డిజైన్ చేశామన్నారు. విద్యార్థులతో పాటు టీచింగ్ స్టాఫ్ ఉండే విధంగా వసతి గృహాలు ఏర్పాటు చేస్తున్నట్టు చెప్పారు. డిజిటల్ క్లాస్ రూమ్‌లు, యాంపీ థియేటర్, సైన్స్, మ్యాథమెటిక్స్ సబ్జెక్టులను అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యాబోధన చేసే అధ్యాపక బృందాన్ని నియమిస్తామన్నారు. ఈ పాఠశాలలో చేరిన విద్యార్థులు 12వ తరగతి వరకు ఇందులోనే చదివి ప్రయోజకులవుతారని అన్నారు. అదే విధంగా విద్యార్థులకు పోషకాహారంతో కూడిన డైట్‌నూ అందించనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఉగ్రవాదులపై కఠిన చర్యలు

- ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న వారిపైనా చర్యలు
- ప్రధాని మోడీ

బలగం టీవీ, న్యూఢిల్లీ బ్యూరో

ప్రధాని మోదీ ఉగ్రవాదంపై మరో సారి మాట్లాడారు. ఉగ్రవాదులపై .. ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అంగోలా ప్రెసిడెంట్ జావో లూరెన్కోతో ఢిల్లీలో ఉమ్మడి ప్రెస్ కాన్ఫిరెన్స్ జరిగింది. ఈ ప్రెస్ కాన్ఫిరెన్స్ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ.. ' మానవాళి మనుగడకు టెర్రరిజం అతి ప్రమాదకరమైనదని రెండు దేశాలు నమ్ముతున్నాయి. టెర్రరిస్టులపై .. టెర్రరిజాన్ని సపోర్టు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్న దృఢనిశ్చయంతో ఉన్నాము. సరిహద్దుల దగ్గర టెర్రరిజాన్ని అరికట్టడంతో మాకు సహకరిస్తున్నందుకు అంగోలాకు కృతజ్ఞతలు. దాదాపు రెండు దేశాలు 40 ఏళ్లుగా భాగస్వామ్యంలో



కలిసి ముందుకు నడుస్తున్నాయి. అంగోలా స్వాతంత్ర్యం కోసం పోరాడుతున్నపుడు.. ఇండియా నమ్మకం, స్నేహంతో అండగా నిలిచింది. ఆఫ్రికన్ దేశాల నుంచి మాకు గత పదేళ్ల ఎంతో వేగవంతమైన సహకారం అందింది. వ్యాపారం 100 బిలియన్ డాలర్లకు చేరుకుంది. ఎనిమిది దేశాల్లో ఒకేషనల్ ట్రైనింగ్ సెంటర్లను తెరిచాము. ఓ ఐదు దేశాల్లో డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ నిర్మాణంలో సహకరిస్తున్నాము. ఆఫ్రికాలో 17 కొత్త ఎంబసీలను తెరిచాము' అని అన్నారు.

ఉగ్రవాదంపై కఠిన చర్యలకు తన ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని చెప్పారు. ఉగ్రవాదం మానవాళికి అతిపెద్ద ముప్పని ప్రధాని మోదీ అన్నారు. ఉగ్రవాదం మానవాళికి అతిపెద్ద ముప్పు అని ప్రధాని చెప్పారు. పహల్గాం దాడి నేపథ్యంలో సీమాంతర ఉగ్రవాదంపై భారత్ చేస్తున్న పోరాటానికి అంగోలా మద్దతు పలికిందని తెలిపారు. అందుకు ఆ దేశానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు. ఉగ్రవాదులు, వారికి మద్దతిచ్చేవారిపై కఠినమైన, నిర్ణయాత్మక చర్యలు తీసుకోవడానికి తాము కట్టుబడి ఉన్నామని, తగిన రీతిలో జవాబు చెప్పితీరుతామని హెచ్చరించారు.

## పేదోడి ఆత్మగౌరవం..ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం



- నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు
- పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక, ప్రలోభాలకు, పైరవీలకి తావు ఉండదు
- ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ.
- రూ.22 వేల కోట్ల నిధులతో ఈ ఏడాది 4.50 లక్షల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం
- న్యాక్‌లో శిక్షణ పొందిన అసిస్టెంట్ ఇంజనీర్లకు సర్టిఫికేట్ల అందజేత

బలగం టీవీ, హైదరాబాద్ బ్యూరో

భారతదేశంలోనే నిరుపేదల కోసం ప్రవేశపెట్టిన కనీ విని ఎరుగని పథకం ఇందిరమ్మ ఇండ్లు. నిర్మాణం కోసం 5 లక్షల రూపాయలతో సంవత్సరానికి పెద్ద ఎత్తున 4.50 లక్షల ఇండ్లు నిర్మిస్తున్న ఏకైక రాష్ట్రం మన తెలంగాణ. రాష్ట్రంలో పేదల సొంతింటి కల నెరవేరి ఆత్మగౌరవంతో బతకాలన్న ఉద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకానికి శ్రీకారం చుట్టింది. ఈ ఏడాదే రూ. 22 వేల కోట్లతో 4.50 లక్షల ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తాము. అవినీతికి ఆస్కారం లేకుండా నిజాయితీ నిబద్ధతతో పనిచేసి పేదవారి చిరకాల కోరిక తెలంగాణ ప్రభుత్వం నెరవేరుస్తుంది.

మరికొద్దిరోజుల్లోనే లబ్దిదారుల ఎంపిక ప్రక్రియ పారదర్శకంగా పైరవీలకు తావు లేకుండా పూర్తిచేయడం జరుగుతుంది. శిక్షణ పొందిన అసిస్టెంట్ ఇంజనీర్లు చిత్తశుద్ధితో భాగస్వాములు కావాలి. ఎన్ని ఒత్తిళ్లు వచ్చినా వేటికి తలగ్గొద్దు. విధుల్లో చేరిన అసిస్టెంట్ ఇంజనీర్లు ఈ జాబితాలపై దృష్టి సారించాలి. పైలట్ గ్రామాల్లో ఇప్పటికే ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు వేగంగా చురుగ్గా సాగుతున్నాయి.

అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి తక్కువ ఖర్చు, నాణ్యతతో ఇండ్లను నిర్మించడానికి అధికారులకు పలు సూచనలు చేయడం జరిగింది. యువ ఇంజనీర్లు కూడా ఈ అంశాలపై ప్రధానంగా దృష్టి సారించి లబ్దిదారులకు అవగాహన కల్పించాలి. హౌసింగ్ కార్పొరేషన్ లో అవుట్ సోర్సింగ్ ఉద్యోగాలకు ఎంపికై శిక్షణ పూర్తిచేసుకున్న 350 మంది అసిస్టెంట్ ఇంజనీర్లకు నియామకపత్రాలు అందించి, స్టాంప్స్ %డ% రిజిస్ట్రేషన్ శాఖలో 21 మందికి ప్రభుత్వం పదోన్నతులు కల్పించింది. గ్రేడ్ -2లో పనిచేస్తున్న10 మంది సబ్ రిజిస్ట్రార్లను గ్రేడ్-1కి, సీనియర్ సహాయకులు పనిచేస్తున్న 11 మందికి గ్రేడ్-2 పదోన్నతులు కల్పిస్తూ..పదోన్నతి పొందిన వారికి సర్టిఫికేట్లను అందజేయడం జరిగింది.

## రైతు బీమా పథకాన్ని నిర్వీర్యం చేస్తున్న ప్రభుత్వం

- సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు



బలగం టీవీ, హైదరాబాద్ బ్యూరో

ఏ కారణంతో అయినా, రైతు మరణిస్తే ఆ కుటుంబం రోడ్డున పడకుండా కాపాడుకోవాలనే ఉద్దేశ్యంతో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రారంభించిన రైతు బీమా పథకాన్ని రేవంత్ రెడ్డి సర్కార్ నిర్వీర్యం చేయడం దుర్మార్గమని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ఒక ప్రకటనలో మండిపడ్డారు. 'ఫిబ్రవరి నెలలోనే చెల్లించాల్సిన రూ. 775 కోట్ల ప్రీమియం మూడు నెలలుగా ప్రభుత్వం చెల్లించకపోవడం శోచనీయం. ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి, రైతు కుటుంబాలకు శాపంగా మారుతున్నది. అసలు రాష్ట్రంలో రైతు బీమా పథకం కొనసాగుతున్నదా? లేదా అటకెక్కించారా అనే అనుమానం కలుగుతుంది. వానాకాలం రైతు బంధు ఎగ్గొట్టారు, యాసంగి పైసలు ఎప్పుడు ఇస్తారు అని మేము అసెంబ్లీలో అడిగిన ప్రశ్నకు.. మార్చి 31 లోగా మొత్తం చెల్లిస్తామని చెప్పి మాట తప్పారు. మొత్తంగా రైతు బంధు పథకాన్ని ప్రశ్నార్థకం చేసారు.

రుణమాఫీ హామీ విషయంలో మేము వెంటబడితే దేవుళ్ల మీద ఒట్లు వేసి మాట తప్పారు. సగం మందికి కూడా రుణమాఫీ చేయకుండా రైతుల ఉసురుపోసుకున్నారు. ఇప్పుడు రైతు కుటుంబాలకు ధీమా ఇచ్చే రైతు బీమా పథకాన్ని లేకుండా చేస్తున్నారు. ఇంతకంటే అమానుషం ఏమైనా ఉంటదా? ఇది కచ్చితంగా రైతు వ్యతిరేక ప్రభుత్వమే. పాలన గాలికి వదిలేసి గాలి మోటార్లలో చక్కర్లు కొట్టే ముఖ్యమంత్రి, మంత్రులకు రైతు కుటుంబాల కన్నీళ్లు కనిపించడం లేదా? వివిధ కారణాలతో గడిచిన మూడు నెలల్లో సుమారు వందకు పైగా రైతులు చనిపోయినట్లు తెలుస్తోంది. ప్రభుత్వం ప్రీమియం చెల్లించకపోవడంతో ఆయా కుటుంబాలకు రైతు బీమా సాయం అందకుండా పోయింది. ఒకవైపు కుటుంబ పెద్దను కోల్పోయి, మరోవైపు రైతు బీమా అందక ఆ కుటుంబాలు తీవ్ర మానసిక వేదనను అనుభవిస్తున్నాయి. రైతు కుటుంబాలకు ప్రభుత్వమే రూ. 5లక్షలు చెల్లించి, ఎల్ఐసీకి పెండింగ్ లో ఉన్న ప్రీమియం తక్షణం కట్టాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేస్తున్నాం

## తెలంగాణలో నాలుగు రోజులు వానలే

బలగం టీవీ, హైదరాబాద్ బ్యూరో

తెలంగాణలో ఓ వైపు ఎండలు దంచికొడుతున్నాయి. అదే సమయంలో మరికొన్ని జిల్లాల్లో ఈదురుగాలులతో వర్షాలు కురుస్తున్నాయి. దాంతో రాష్ట్రంలో భిన్న వాతావరణం ఏర్పడుతున్నది. పొద్దంతా ఎండలు దంచికొడుతుండగా.. సాయంత్రం ఒక్కసారిగా వాతావరణం మారిపోయి వర్షం కురుస్తున్నది. మరో రాబోయే రెండురోజుల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతల్లో పెద్దగా మార్పులు ఉండవని.. ఆ తర్వాత గరిష్ఠ ఉష్ణోగ్రతలు స్వల్పంగా తగ్గుతాయని వాతావరణశాఖ తెలిపింది. అదే సమయంలో రాబోయే నాలుగు రోజులు రాష్ట్రంలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది. ఈ క్రమంలో పలు జిల్లాలకు ఆరెంజ్, మరికొన్ని జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. శనివారం భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట,

మిగితా 2వ పేజీలో

## ఫ్యూచర్ సిటీలో "ఈ - సిటీ"



- వేయి ఎకరాల్లో ప్రత్యేకంగా అభివృద్ధి
- రాష్ట్రంలో సిరా నెట్ వర్క్స్, ఎల్ సీజీసీ రెజల్యూట్ గ్రూప్ రూ.300 కోట్ల పెట్టుబడి
- 2500 మంది యువతకు ఉపాధి
- రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు

బలగం టీవీ, హైదరాబాద్ బ్యూరో

రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేస్తున్న "ఫ్యూచర్ సిటీ"లో వేయి ఎకరాల్లో ప్రత్యేకంగా "ఎలెక్ట్రానిక్ సిటీ(ఈ సిటీ)ని అభివృద్ధి చేయనున్నట్లు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. రాష్ట్రంలో సయుక్తంగా రూ.300 కోట్లు పెట్టుబడి పెట్టేందుకు ముందుకొచ్చిన టెలికాం ఉత్పత్తుల సంస్థలు సిరా నెట్ వర్క్స్(తైవాన్), ఎల్ సీజీసీ రెజల్యూట్ గ్రూప్(తెలంగాణ) ప్రతినిధులతో ఆయన శనివారం సచివాలయంలో సమావేశమయ్యారు. ఎలెక్ట్రానిక్

పరిశ్రమల ఏర్పాటును ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ఈ సందర్భంగా మంత్రి వారికి వివరించారు. ఈ తరహ పరిశ్రమలు ఏర్పాటులో పారిశ్రామికవేత్తలకు ఇబ్బందులు కలగకుండా సంబంధిత అధికారులతో ప్రత్యేక టాస్క్ ఫోర్స్ ను ఏర్పాటు చేస్తామన్నారు. టైర్ -2, టైర్ -3 నగరాలు, పట్టణాల్లో పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు ముందుకొచ్చే పారిశ్రామికవేత్తలకు ప్రత్యేక ప్రోత్సాహకాలిస్తామన్నారు. ఆయా ప్రాంతాల్లో వారి అవసరాలకు అనుగుణంగా అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పిస్తామన్నారు. తెలంగాణ అభివృద్ధిలో భాగస్వామ్యయ్యేందుకు ముందుకొచ్చిన సిరా నెట్ వర్క్స్, ఎల్ సీజీసీ రెజల్యూట్ గ్రూప్ ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వం తరపున అన్ని రకాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. సుమారు 10 ఎకరాల్లో ఏర్పాటు చేయబోయే ఈ పరిశ్రమ ద్వారా 2500 మంది యువతకు ఉద్యోగాలు వస్తాయన్నారు. ఇక్కడ 5జీ నెట్ వర్క్స్ , మల్టీ లేయర్ నెట్వర్కింగ్ సొల్యూషన్స్, సర్వర్స్ తదితర టెలికాం ఉత్పత్తులను తయారు చేస్తారన్నారు. ఈ పెట్టుబడితో ఇండో తైవాన్ మధ్య సత్సంబంధాలు మరింత బలోపేతం అవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. సమావేశంలో టీజీఐసీసీ సీఈవో మధుసూదన్, టీ ఫైబర్ ఎండీ వేణు ప్రసాద్, సిరా నెట్వర్క్స్ ప్రతినిధులు చుయాన్, జాయ్ భట్టాచార్య, డౌగియాస్, ఎల్ సీజీసీ రెజల్యూట్ గ్రూప్ నుంచి రణ్విందర్ సింగ్, గీతాంజలి సభర్వాల్ తదితరులు పాల్గొన్నారు.

## పాకిస్తాన్‌కు పోస్టల్, పార్శిల్ సేవలు బంద్

- భారత్‌కు కీలక నిర్ణయం



బలగం టీవీ, హైదరాబాద్ బ్యూరో

పాకిస్తాన్‌కు భారత్ మరో షాక్ ఇచ్చింది. పాకిస్తాన్‌కు అన్ని రకాల పోస్టల్, పార్శిల్ సేవలను నిలిపివేస్తూ భారత్ కీలక నిర్ణయం తీసుకున్నది. ఇకపై భూ, వాయుమార్గాల్లో ఆ దేశానికి పోస్టల్, పార్శిల్ సేవలు సాధ్యం కావని సంబంధిత వర్గాలు తెలిపాయి. పహల్గాం ఉగ్రదాడి తర్వాత పాకిస్తాన్ విషయంలో భారత్ ఒక్కో నిర్ణయం తీసుకుటూ వస్తున్నది. ఈ క్రమంలోనే పోస్టల్, పార్శిల్ సేవలను నిలిపివేస్తూ నిర్ణయం తీసుకున్నది. పాకిస్తాన్‌కు చెందిన ఉగ్రవాద సంస్థ లష్కరే తోయిబాతో సంబంధం ఉన్న రెసిస్టెన్స్ ఫ్రంట్ ఈ దాడికి పాల్పడింది.

భద్రతా కేబినెట్ కమిటీ సమావేశంలో 1960 నాటి సింధు జల ఒప్పందాన్ని తక్షణమే నిలివేశారు. అట్టారి ఇంటిగ్రేటెడ్ చెక్ పోస్ట్‌ను తక్షణమే మూసివేసింది. సార్క్ వీసా మినహాయింపు పథకం కింద పాకిస్తాన్ పౌరులు భారతదేశానికి ప్రయాణించకుండా నిషేధం అమలులోకి తీసుకువచ్చింది. భారత్‌లో ఉన్న పాకిస్తాన్ పౌరులు భారతదేశం విడిచి వెళ్లేందుకు 48 గంటల సమయం ఇచ్చింది. అదే సమయంలో ఆ దేశం వాణిజ్య సంబంధాలను నిలిపివేసింది. ఇటీవల ప్రధాని నరేంద్ర మోదీ ఉగ్రదాడిపై విచారం వ్యక్తం చేస్తూ.. నిందితులకు కఠిన శిక్ష విధించాల్సిందేనన్నారు. ఉగ్రదాడి ఘటన చూసిన తర్వాత నుంచి ప్రతి భారతీయుడు రక్తం మరిగిపోతుందన్నారు. కశ్మీర్‌లో శాంతియుత వాతావరణం నెలకొంటుండడం, ప్రజాస్వామ్యం బలపడుతున్న క్రమంలో పర్యాటకుల రాకతో ఇక్కడి ప్రజల ఆదాయం పెరుగుతూ వస్తుంటే శత్రువులు ఓర్వలేకపోయారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.

### 32 జిల్లాలను జాతీయ రహదారులతో

## కనెక్ట్ చేసిన ఘనత మోడీ ప్రభుత్వానిదే



- గత పదేళ్లలో తెలంగాణలో జాతీయ రహదారుల పొడవు రెట్టింపు
- 2,500 కి.మీ నుంచి 5,200 కి.మీకి పెరిగిన జాతీయ రహదారులు
- హైదరాబాద్-శ్రీశైలం, విజయవాడ మార్గాల విస్తరణకు ప్రణాళికలు
- కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

బలగం టీవీ, హైదరాబాద్ బ్యూరో

తెలంగాణలో 32 జిల్లాలను జాతీయ రహదారులతో కనెక్ట్ చేసిన ఘనత మోదీ ప్రభుత్వానిదేనని కంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రహదారుల అభివృద్ధికి తమ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు."2014లో తెలంగాణలో 2500 కిలోమీటర్ల పొడవైన జాతీయ రహదారులు ఉండగా, ఇప్పుడు అవి సుమారు 5200 కిలోమీటర్లకు పెరిగాయి.తెలంగాణలో 32 జిల్లాలను జాతీయ రహదారులతో మోదీ ప్రభుత్వం కనెక్ట్ చేసింది. అనేక జాతీయ రహదారి ప్రాజెక్టులు, కీలక ఎకనామిక్ కారిడార్లు, పర్యాటక ప్రోత్సాహక ప్రాజెక్టులను కేంద్రం అభివృద్ధి చేస్తోంది.హైదరాబాద్ నుంచి ముంబై, నాగ్‌పూర్ రోడ్డు, వరంగల్ ద్వారా భూపాలపల్లి రోడ్డు, విజయవాడ ద్వారా చెన్నై రోడ్, కర్నూలు ద్వారా బెంగళూరు రోడ్డు వంటి అనేక జాతీయ రహదారుల ద్వారా అనుసంధానత పెరగనుంది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ

మిగితా 2వ పేజీలో



## వైద్యమంత్రి చొరవతో నిలబడిన ఇంటర్ విద్యార్థి ప్రాణం

- కరీంనగర్ ప్రైవేట్ హాస్పిటల్ చేతులు ఎత్తేసినప్పట్టికి ప్రాణం పోసిన నిమ్స్ వైద్యులు

బలగం టీవీ, హైదరాబాద్ బ్యూరో

కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణానికి చెందిన పల్లా శృతి గత నెల 23న ఇంటర్మీడియేట్ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించలేదనే మనస్తాపంతో ఇంట్లో ఉన్న హెర్బల్ హెన్నా/మెహందీ ని వాటర్లో కలుపుకుని తాగి ఆత్మహత్య ప్రయత్నం చేసింది, అపస్మారక స్థితిలో పడివున్న తనని తల్లితండ్రులు హూటహుటిన కరీంనగర్ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు, అక్కడ 2 రోజులు వెంటిలేటర్ మీద చికిత్స అందించినప్పటికీ పరిస్థితి మెరుగు పడకపోవడంతో వైద్యులు హైదరాబాద్ తీసుకెళ్లాలని సూచించారు, నిరుపేదలైన తల్లిదండ్రులు దిక్కుతోచని స్థితిలో తెలిసినా వాళ్ల ద్వారా తామ పరిస్థితిని వైద్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు, ఫోన్ కాల్ లో స్పందించిన మంత్రి గారు వెంటనే నిమ్స్ డైరక్టర్ డా? బీరప్ప గారికి తక్షణమే వైద్య సహాయం అందించాలని ఫోన్లో సూచించారు, 25 తేదీ ఏప్రిల్ అర్ధరాత్రి ఎమర్జెన్సీ ఐసీయూ లో మరునాడు ఉదయం అక్యూట్ మెడికల్ కేర్ ఐసీయూ లో అడ్మిట్ చేసి చికిత్స ప్రాంభించిన వైద్యులు జాతీయ పాయిజన్ సెంటర్ గైడెన్స్ మేరకు వైద్యసేవలు అందించారు. 7 రోజుల పాటు వెంటిలేటర్ మీద ఉన్న ప్రీతి కొలువడంతో మే 2 తేదీన డిశ్చార్జ్ చేయడం జరిగింది.

ప్రాణాపాయంలో ఉన్న తన కూతురికి పునర్జన్మ ప్రసాదించిన నిమ్స్ వైద్యులకి మరియు అడ్మిట్ చేయించడం దగ్గర నుండి సీఎంఆర్ఎఫ్ కింద ఉచితంగా వైద్యసహాయం అందించడం వరకు ప్రత్యేక శ్రద్ధ తీసుకొన్న మంత్రిగారికి ధన్యవాదాలు తెలుపుతూ ప్రీతి తల్లితండ్రులు నిమ్స్ డైరెక్టర్ గారిని కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు.

## 8న హైడ్రా పోలీస్ స్టేషన్ ప్రారంభం

బలగం టీవీ, హైదరాబాద్ బ్యూరో

కొన్ని రోజుల క్రితం హైడ్రా కమిషనర్ రంగనాథ్ వెల్లడించినట్లుగా.. త్వరలోనే నగరంలో ప్రత్యేక హైడ్రా పోలీస్ స్టేషన్లు ఏర్పాటు చేయనున్నారు. దీనిలో భాగంగా.. ఈ నెల 8 తేదీన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాద్‌లో హైడ్రా పోలీస్ స్టేషన్‌ను అధికారికంగా ప్రారంభించనున్నారు. హైడ్రా పోలీస్ స్టేషన్ ఏర్పాటుకు సంబంధించి రేవంత్ సర్కార్ గతంలోనే ఉత్తర్వులు జారీ చేసింది. బుద్ధభవన్‌లోని బీ-బ్లాక్‌లో హైడ్రా పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించింది. అలానే హైడ్రాకి విస్తృతాధికారాలు కల్పిస్తూ ప్రభుత్వం రేవంత్ సర్కార్ ఇప్పటికే గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. హైడ్రా ఏర్పాటుపై ప్రశ్నలు రావడంతో.. సర్కార్ జీహెచ్ఎంసీ చట్టం 1955ను సవరించింది. నగరంలోని జలాశయాలు, ఇతర ఆస్తులను కాపాడేందుకు అధికారిని లేదా సంస్థను ఏర్పాటు చేసే అధికారాన్ని ప్రభుత్వానికి కట్టబెడుతూ.. జీహెచ్ఎంసీ చట్టంలో కొత్తగా 374 బి సెక్షన్‌ను చేర్చింది.ఇక త్వరలో ప్రారంభం కానున్న హైడ్రా పోలీస్ స్టేషన్‌లో ఎస్‌హెచ్‌ఓగా ఏసీపీ స్థాయి అధికారి ఉండనున్నట్లు సమాచారం. ఔటర్ రింగ్ రోడ్డు లోపలి ప్రాంతం అంతా హైడ్రా పోలీసు స్టేషన్ పరిధిలోనికి రానున్నట్లు తెలుస్తుంది. ఓఆర్ఆర్ లోపల ఎక్కడ ప్రభుత్వ భూములు, చెరువులు, కుంటలు కబ్జా అయినా.. ఇకపై హైడ్రా పోలీసు స్టేషన్‌లోనే కేసులు నమోదు చేయనున్నారు.హైడ్రా పోలీస్ స్టేషన్ రాకతో.. ఇకపై నగరంలో.. చెరువులు, పార్కులు, ప్రభుత్వ భూముల వ్యవహారంలో జరిగే అక్రమ ఆక్రమణలపై స్థానికులు, అధికారులు నేరుగా హైడ్రా పోలీస్ స్టేషన్‌లోనే ఫిర్యాదు చేయవచ్చు.

## మణిపూర్ మంటలకు రెండేళ్లు

- కాంగ్రెస్ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే

బలగం టీవీ, హైదరాబాద్ బ్యూరో

దేశ ప్రధాని అయ్యి ఉండి రాజధర్మం అనే కనీస బాధ్యతను నరేంద్ర మోడీ నిర్వర్తించలేదని కాంగ్రెస్ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే శనివారం నిందించారు. మణిపూర్‌లో తెగల ఘర్షణలు హింసాకాండ ఆరంభమయ్యి రెండేళ్లు కావస్తోంది దేశంలో ఎక్కడ ఎటువంటి కల్లోలం చెలరేగినా, జనం మధ్య ఘర్షణలు చెలరేగినా ప్రధాని అక్కడికి వెళ్లడం , పరిస్థితిని చక్కదిద్దేందుకు యత్నించడం రాజధర్మం, పదవిలో ఉన్నందుకు చేయాల్సిన కనీస కర్తవ్యం . అయితే ఆయన ఇప్పటికీ కూడా మణిపూర్ సందర్శనకు వెళ్లలేదు. బాధితులను పరామర్శించలేదని , ఇంతకూ ప్రధాని మోడీకి మణిపూర్ ఘర్షణలు 2023 మే 3 వ తేదీన ఆరంభమయిన విషయం గుర్తుందా? అని ఖర్గే నిలదీశారు.రెండేళ్లుగా రక్తసిక్త రీతిలో మణిపూర్ కుంటుతోంది.ఈ ప్రాంత ప్రజల కంటనీరు తుడిచే , కనీసం పలకరించి తానున్నానని తెలిపే బాధ్యత ప్రధానికి లేదా? అని ఖర్గే నిలదీశారు. ఇప్పటికి మణిపూర్‌లో ఎక్కడా సామరస్యం జాడలేకుండా పోయింది. రెండు రోజుల క్రితమే తమెన్‌లాంగ్ ప్రాంతం తెగల మధ్య సంకుల సమరం జరిగిందని తెలిపారు. ఎందరో గాయపడ్డారని చెప్పారు.

మిగితా 2వ పేజీలో

మిగితా 2వ పేజీలో

## నేడు మల్కపేట రిజర్వాయర్ నుండి నీటి విడుదల..

**బలగం టీవీ, సిరిసిల్ల**

మల్కపేట రిజర్వాయర్ నుండి కుడి కాల్వ ద్వారా నీటిని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆదివారం విడుదల చేయనున్నారు. కాలువ యొక్క సామర్థ్యం 350 క్యూసెక్కులు,దీనివలన 12 గ్రామాల పరిధిలోని 25,654 ఎకరాలకు సాగునీరు అందించనున్నారు.కోనసరావుపేట మండలంలోని మల్కపేట కనగర్తి నాగారం పల్లిమత సుద్దాల రామన్నపేట మరియు వేములవాడ మండలంలోని మారుపాక గ్రామాలకు కాలువ ద్వారా నీటి ఎద్దడి లేకుండా చేయడం జరుగుతుంది.



## జాతీయ సేవా పథకం ప్రత్యేక శిబిరం

### "స్వచ్ఛతా హి సేవా" కార్యక్రమం

**బలగం టీవీ, బోయినిపల్లి**

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం తడగొండ గ్రామంలో బాబు జగ్జీవన్ రామ్ వ్యవసాయ కళాశాల నాల్గవ సంవత్సరం విద్యార్థులు జాతీయ సేవా పథకం ప్రత్యేక శిబిరంలో భాగంగా 3వ రోజున " స్వచ్ఛతా హి సేవా " కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు మరియు వాలంటీర్లు పారిశుధ్య పనుల్లో పాల్గొని గ్రామ పరిసరాలను శుభ్రపరిచి, గ్రామస్తులకు స్వచ్ఛతా ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు.

అనంతరం ఓటు హక్కు ప్రాముఖ్యతను తెలిపేల నినాదాలతో గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఓటు గొప్పతనము తెలియచేస్తు ప్రజలను తమ ఓటును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా గ్రామస్తుల ముందు విద్యార్థులు " వ్యవసాయ రంగంలో కృత్రిమ మేధస్సు (ఏఎల్) యొక్క ప్రాధాన్యత " పైన నాటకం ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.ఎస్ ఆఫీసర్లు డా.మాధవి, డా.అరుణ్ బాబు, సహాయక అధ్యాపకులు డా.ప్రియదర్శిని, డా.సతీష్, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

### 32 జిల్లాలను జాతీయ రహదారులతో

## కనెక్ట్ చేసిన ఘనత మోడీ ప్రభుత్వానిదే

(మొదటి పేజీ తరువాయి)

నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం గత పదేళ్లలో తెలంగాణలో జాతీయ రహదారుల నిర్మాణం వేగవంతం చేసింది" అని తెలిపారు. గత దశాబ్ద కాలంలో తెలంగాణలో జాతీయ రహదారులను అభివృద్ధి చేస్తున్నట్లు పేర్కొన్నారు. 2014 నాటికి తెలంగాణలో కేవలం 2,500 కిలోమీటర్ల మేర జాతీయ రహదారులు ఉండగా, ప్రస్తుతం వాటి పొడవు 5,200 కిలోమీటర్లకు చేరుకుందని వెల్లడించారు. రాష్ట్రంలోని మొత్తం 33 జిల్లాలకు గాను, 32 జిల్లాల మీదుగా ఇప్పుడు జాతీయ రహదారులు వెళుతున్నాయని తెలిపారు. రహదారుల అభివృద్ధి జరిగితేనే రాష్ట్రానికి పెట్టుబడులు వస్తాయని, అనుసంధానం అత్యంత కీలకమని ఆయన అభిప్రాయపడ్డారు.

ఈ సందర్భంగా వాజ్‌పేయి హయాంలోని ఎన్డీయే ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'స్వర్ణ చతుర్భుజి' పథకాన్ని కిషన్ రెడ్డి గుర్తుచేశారు. అయితే, 2004లో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రోడ్ల నిర్మాణంపై లక్షల కోట్ల రూపాయల ఖర్చు ఎందుకంటూ విమర్శించి, ఆ ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్లలేదని ఆరోపించారు. ప్రస్తుత మోదీ ప్రభుత్వం రహదారుల అనుసంధానం కోసం అధిక నిధులు కేటాయిస్తోందని, పెట్టుబడులు ఆకర్షించే అవకాశం ఉన్న అన్ని ప్రాంతాలకు రోడ్డు మార్గాలను నిర్మిస్తున్నామని అన్నారు. తెలంగాణలో రింగ్ రోడ్ల అభివృద్ధి పనులు కూడా జరుగుతున్నాయని కిషన్ రెడ్డి తెలిపారు. హైదరాబాద్-శ్రీశైలం మధ్య ప్రయాణ సమయాన్ని తగ్గించేందుకు రోడ్డు విస్తరణ పనులు చేపడుతున్నామని, అలాగే హైదరాబాద్-విజయవాడ మధ్య ఆరు లైన్ల రహదారి నిర్మాణానికి ప్రయత్నాలు చేస్తున్నామని ఆయన వివరించారు.

## రేపు అంబర్‌పేట్ ఫ్లై ఓవర్ ప్రారంభం

**బలగం టీవి, హైదరాబాద్**

హైదరాబాద్ అంబర్‌పేట్ ఫ్లై ఓవర్‌ను సోమవారం కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ ప్రారంభిస్తారని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. అంబర్‌పేట్ ఫ్లై ఓవర్ పనులను ఆయన శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో పలు జాతీయ రహదారుల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపన కార్యక్రమంలో నితిన్ గడ్కరీ పాల్గొంటారని చెప్పారు. కొంత మంది ఫ్లై ఓవర్‌ను ఆపే పని చేశారని కిషన్‌రెడ్డి ఆరోపించారు. ఇంటి స్థలం సేకరించిన తర్వాత ఒక రాజకీయ పార్టీ అడ్డుపడే ప్రయత్నం చేసిందన్నారు. ఇంకా 6 చోట్ల భూ సేకరణ పూర్తి కాలేదని.. దీంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నట్లు చెప్పారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వానికి, జీహెచ్ఎంసీకి లేఖ రాసినట్లు చెప్పారు. ఎన్టీఆర్ హయాంలోనే అంబర్‌పేట్ ఫ్లై ఓవర్‌కు శంకుస్థాపన జరిగినట్లుగా గుర్తుచేశారు. గ్రేవీ యార్డ్ కారణంగా రోడ్డు విస్తరణ చేయలేక.. ఫ్లై ఓవర్ నిర్మాణం మంజూరు చేయించినట్లు తెలిపారు. ఫ్లై ఓవర్ ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందని చెప్పారు. నాలుగు లేన్ల ఫ్లైఓవర్ వల్ల ట్రాఫిక్ సమస్య తగ్గుతుందని అధికారులు చెబుతున్నారు. వరంగల్ హైవే నుంచి సిటీలోకి వచ్చే వాహనదారులకు ప్రయాణ సమయం తగ్గే అవకాశం ఉంది. కాగా ఇదే సమయంలో లింగపల్లి లోని బిహెచ్ ఈ ఎల్ వద్ద నిర్మించిన ఫ్లై ఓవర్ ను కూడా గట్కరీ సోమవారం నాడు

## పక్కా ప్రణాళిక, లక్ష్యంతో ఉన్నతస్థానాలకు ఎదగాలి

### -కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**బలగం టీవీ,రాజన్న సిరిసిల్ల**




విద్యార్థులు పక్కా ప్రణాళిక, లక్ష్యంతో ఉన్నతస్థానాలకు ఎదగాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆకాంక్షించారు. శనివారం పదవ తరగతి ఫలితాల్లో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో అభినందించారు గంభీరావుపేట మండలం దమ్మన్నపేట గ్రామంలోని ఆదర్శ పాఠశాల విద్యార్థులు విష్ణుప్రియ 580, విగ్నారెడ్డి 573, వైష్ణవి 553, అలేఖ్య 551 మార్కులు సాధించారు. సిరిసిల్ల పట్టణంలోని నెహ్రూ నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు సాయిహర్షిత్ 573, భానుతేజ 562, నవజీత్ 561, సుశృత 558, కావ్య 545, మైత్రి 531, భవ్య 535 మార్కులు సాధించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ వారిని అభినందించి జీవితంలో ఉన్నతశిఖరాలను అధిరోహించాలని పేర్కొన్నారు. ఐఐటీ లక్ష్యంగా కష్టపడి చదువుతూ తల్లిదండ్రులకు మంచి పేరును తీసుకురావాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆయా విద్యాలయాల టీచర్లు తదితరులు పాల్గొన్నారు.


## మానవతా దృక్పథంతో జిల్లా కలెక్టర్ ఆర్థిక చేయూత..

**బలగం టీవీ,రాజన్న సిరిసిల్ల**



అనారోగ్య, ఆర్థిక కారణాలతో ఇబ్బంది పడుతున్న మూడు కుటుంబాలకు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆర్థిక చేయూత అందించారు. అనారోగ్య, ఆర్థిక కారణాలతో తాము ఇబ్బంది పడుతున్నామని, తమను ఆదుకోవాలని, ఆర్థిక సహాయం అందించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝాకు జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో తంగళ్లపల్లి మండలం రామచంద్రాపూర్ గ్రామానికి చెందిన దాసరి మల్లవ్వ, కోనరావుపేట మండలం కొలనూర్ గ్రామానికి చెందిన కుమ్మరికుంట కళావతి, వీర్నపల్లి మండలం గర్జనపల్లి గ్రామానికి చెందిన సింగం నర్సయ్య విన్నవించారు. ఆయా కుటుంబాల స్థితిగతులు చూసి చలించిన కలెక్టర్ వెంటనే ఆర్థిక సహాయం అందించాలని అధికారులను ఆదేశించారు. ఒక్కో కుటుంబానికి రూ. 25 వేల చొప్పున ఆర్థిక సహాయం చెక్కులను శనివారం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని తన ఛాంబర్ లో ఆయా కుటుంబాల బాధ్యులకు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అందజేశారు. వారంలోగానే తమకు ఆర్థిక సహాయం అందించిన కలెక్టర్ కు ఆయా కుటుంబాల బాధ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## పదిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థి జీవన్‌కు సన్మానం..



**బలగం టీవీ, వేములవాడ**

పదవ తరగతి పరీక్షల్లో 585/600 మార్కులు సాధించిన వేములవాడ పట్టణానికి చెందిన కనికరపు జీవన్ ను శనివారం ప్రభుత్వ విప్, వేములవాడ లిశాసనసభ్యులు ఆది శ్రీనివాస్‌లి తన క్యాంపు కార్యాలయంలో బొకే అందించి, శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్ మాట్లాడుతూ చదువుల్లో ప్రతి విద్యార్థి రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్ ఉన్నారు...

## మణిపూర్ మంటలకు రెండేళ్లు

(మొదటి పేజీ తరువాయి)

ఇప్పటివరకూ మణిపూర్ ఘర్షణలలోదాదాపుగా 260 మందికి పైగా అకాల మరణం చెందారు. వేలాదిగా గాయపడ్డారు. లక్షలాదిగా నిరాశ్రయులు అయ్యి , రాదార్లపై తలదాచుకుంటున్నారు. మణిపూరీయులు అంటే ప్రధానికి ఎందుకీ ఈసడింపు? నిర్లక్ష్యం? వారి ప్రాణాలు గాలిలో దీపాలు కావల్సిందేనా? అని ఆవేదన వ్యక్తం చేశారు. రెండేళ్ల కాలంలో ప్రధాని మోడీ ఎటువంటి సంకోచాలు లేకుండా 44 విదేశీ పర్యటనలకు సకల సౌఖ్యాలతో రాజమర్యాదలతో వెళ్లి వచ్చారు. ఇది ప్రభుత్వాధినేతగా అవసరమే. ఇక దేశవ్యాప్తంగా అధికారిక పర్యటనల పేరిట 250 వరకూ దేశీయ పర్యటనలు జరిపారు. అయితే ప్రధానికి ఈ మధ్యకాలలో కనీసం పట్టుమని పది నిమిషాలు అయినా మణిపూర్‌లో విడిది చేయాల్సిన అవసరం లేదా? మోడీ వచ్చి వెళ్లగానే సమస్య పరిష్కారం అవుతుందని కాదు కానీ అక్కడి బాధితులలో కనీస ఆత్మస్థయిర్యం పెరగుతుందని ఖర్గే మండిపడ్డారు.

## తెలంగాణలో నాలుగు రోజులు వానలే

(మొదటి పేజీ తరువాయి)



మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులు, గంటకు 40-50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని చెప్పింది. ఆయా జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది. అలాగే, ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, కరీంనగర్, పెద్దపల్లి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ వానలు పడుతాయంటూ ఎల్లో హెచ్చరిక జారీ చేసింది. ఆదివారం రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట జిల్లాల్లో ఈదురుగాలులతో కూడిన వానలు పడే అవకాశాలున్నాయని వివరించింది. అలాగే, మంచిర్యాల, భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మల్కాజ్‌గిరి, నాగర్ కర్నూల్, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ వానలు పడే సూచనలున్నాయని చెప్పింది. ఈ నెల 5న ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, గంటకు 40-50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయంటూ ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది. అలాగే, మంగళవారం రాష్ట్రంలోని పలు జిల్లాల్లోనూ వానలు కొనసాగుతాయంటూ పలు జిల్లాలకు ఆరెంజ్, ఎల్లో అలెర్ట్‌ని జారీ చేసిందని హైదరాబాద్ ప్రాంతీయ వాతావరణ కేంద్రం.

# ప్రభుత్వం అందిస్తున్న పథకాలు ప్రజలకు చేరవేయాలి..

**● ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**



**బలగం టీవి, వేములవాడ**

రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు నచ్చి, దేశవ్యాప్తంగా ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ చేస్తున్న పోరాటాన్ని గమనిస్తూ కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండాలని పలువురు కాంగ్రెస్ పార్టీలోకి రావడం జరుగుతుందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. శనివారం వేములవాడ రూరల్ మండలం జయవరం గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరగా, వారికి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కాంగ్రెస్ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ద్వారా పేద ప్రజలకు సేవ చేయడం సాధ్యమవుతుందని, అందుకే పార్టీలో చేరుతున్న వారి సంఖ్య రోజురోజుకు పెరుగుతూ ఉందని అన్నారు.బలహీన వర్గాలకు కుల గణన జరపాలని, రాహుల్ గాంధీ ఇచ్చిన సూచన మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో కుల గణన చేసి దేశానికి ఒక రోల్ మోడల్ గా నిలిచారని అన్నారు.బిసి లకు రాజకీయంగా విద్య, ఉద్యోగ పరంగా రిజర్వేషన్లు అమలు చేయాలని అసెంబ్లీలో చట్టాన్ని చేయడం జరిగిందని అన్నారు.

కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచే విధంగా ముఖ్యమంత్రి స్వయంగా, ఢిల్లీలోని జంతర్మంతర్ వద్ద దీక్షలో కూర్చున్నారని,కేంద్ర ప్రభుత్వం దిగివచ్చి క్యాబినెట్లో ఆమోదింపజేసి దేశవ్యాప్తంగా కులగణన చేస్తామని ప్రకటించారని,ఇది కాంగ్రెస్ పార్టీ విజయమని అన్నారు.వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు చేయడం జరుగుతుందని,చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని అన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం కంటే ఎన్నో రెట్లు వేగవంతంగా కొనుగోలు చేస్తున్నామని,నిన్నటి రోజు ఇతర పార్టీ నాయకులు రోడ్డు ఎక్కి ధర్నా చేయడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు.సిరిసిల్ల జిల్లాలో గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో యాసంగి మే 01 నాటికి 2021-22 లో 233 మెట్రిక్ టన్నులు కొనుగోలు చేసామని అన్నారు.ప్రజా ప్రభుత్వంలో అన్ని వర్గాల సంక్షేమమే పరమావధి ముందుకు పోతున్నామని అన్నారు.




## వాహనాలు ఆకస్మిక తనిఖీ

**● రాజన్న సిరిసిల్ల జిల్లా రవాణా శాఖ అధికారి వంశీధర్**

**బలగం టివి, బోయినిపల్లి**

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం కోదురుపాక చౌరస్తాలో తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా కార్పొరేషన్ కి సంబంధించిన అన్ని బస్సు డిపో వాహనాలను ఆపి డ్రైవర్ లైసెన్స్ , కండక్టర్ లైసెన్సులను జిల్లా రవాణా శాఖ అధికారి వంశీధర్ శనివారంఉదయం తనిఖీ చేశారు ఈ సందర్భంగా అధికారి వంశీధర్ మాట్లాడుతూ: డ్రైవర్లు సెల్ ఫోన్ మాట్లాడకూడదని, పక్క ఉన్న ప్రయాణికులతో ముచ్చటించద్దని కౌన్సిలింగ్ నిర్వహించారు. చాలామంది డ్రైవర్లు, కండక్టర్లు వారి వారి లైసెన్స్ లను మొబైల్ లో చూపించారు. కండక్టర్ లైసెన్స్ లేని రెండు ఆర్టీసీ బస్సు కండక్టర్లపై కేసు నమోదు చేశామని తెలిపారు. పత్రాలు లేని మూడు సరుకు రవాణా వాహనాలను సీజ్ చేసి బోయినిపల్లి మండల పోలీస్ స్టేషన్ కు తరలించామని తెలిపారు. ఈ తనిఖీలో జిల్లా రవాణా శాఖ అధికారి వంశీధర్ తో పాటు రవాణా శాఖ సిబ్బంది కానిస్టేబుళ్లు సౌమ్య, ప్రశాంత్, హెూమ్ గార్డ్ ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



## దేశంలో ఏ విప్లవాత్మకమైన నిర్ణయం తీసుకోవాలన్న బీజేపీతోనే సాధ్యం..

**బీజేపీ జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి**

**బలగం టీవి, సిరిసిల్ల**

దేశంలో ఏ విప్లవాత్మకమైన నిర్ణయం తీసుకోవాలన్న బిజెపితోనే సాధ్యం అని, 1931 లోనే బ్రిటిష్ ప్రభుత్వం కులగణన చేస్తే, మళ్ళీ ఇప్పుడు బిజెపి ప్రభుత్వం చేపడుతుందని బిజెపి జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి అన్నారు. సిరిసిల్ల పట్టణంలోని బిజెపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలోరెడ్డబోయిన గోపి మాట్లాడుతూ గత 70 సంవత్సరాలుగా ఏ ప్రభుత్వం కులగణన చేయలేదని, బిజెపి ప్రభుత్వం మాత్రమే కుల గణన ఇస్తున్నదని అన్నారు.కేంద్ర ప్రభుత్వం కులగణన మీద తీసుకున్న నిర్ణయం సంచలనం అని అన్నారు.కాంగ్రెసె పార్టీ నాయకులు మరియు బిసి సంఘాలు నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణాలో చేసిన కులగణనను ఒప్పుకోలేదని,వారి పార్టీ కార్యకర్తలలే ప్రతులను చించి వేసారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకించిన కేంద్ర ప్రభుత్వం ఆర్టికల్ 370 రద్దు చేసిందని, పేద ముస్లింల ప్రయోజనాల కోసం వక్ఫ్ బిల్లును పార్లమెంట్లో ఆమోదింప చేసిందని ఉన్నారు. కేంద్ర ప్రభుత్వం చేస్తానన్న

కులగణన మా ద్వారానే వచ్చిందటున్న కాంగ్రెస్ నాయకులు, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఇంతవరకు నెరవేర్చడం లేదు అని, కాంగ్రెస్ నాయకులకు చిత్తశుద్ధి ఉంటే ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని అన్నారు. రైతుల వద్ద తూకం వేసిన వరి ధాన్యం డబ్బులను, వెంటనే రైతుల ఖాతాలో జమ చేయాలని, లేని పక్షంలో బిజెపి తరఫున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు.

## సమ్మెను విజయవంతం చేయండి

**బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల**

మే 20న జరగనున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని బిఆర్టియు రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు వెంగళ శ్రీనివాస్ పిలుపునిచ్చారు. సమ్మె నోటీసును సంబంధిత అధికారులకు అందజేసినట్లు తెలిపారు.కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మికుల పోరాటంతో సాధించిన చట్టాలను నాలుగు లేబర్ కోడ్లుగా మార్చి, కార్పొరేట్ వ్యవస్థకు వత్తాసు పలుకుతూ కార్మిక వ్యతిరేక విధానాలను అమలు చేస్తోందని శ్రీనివాస్ ఆరోపించారు. ఈ కోడ్లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణలోని పరిశ్రమలపై ఆంక్షలు, నిబంధనలు విధించి కార్మికుల ఉపాధిని దెబ్బతీసే నిర్ణయాలు తీసుకోవడం సిగ్గుచేటన్నారు.

కార్మిక సంఘాల ఏర్పాటును అడ్డుకోవడం, సమ్మెలను నిషేధించడం, ఎనిమిది గంటల పనిదినాన్ని తొలగించడం దుర్మార్గమని విమర్శించారు. ఉద్యోగ భద్రత, పని భద్రత, కనీస వేతనాల అమలు లేకుండా కేంద్రం తీసుకొచ్చిన లేబర్ కోడ్లను రద్దు చేసే వరకు కార్మికులు ఐక్యంగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమ్మె ఆరంభం మాత్రమేనని, కేంద్రం కార్మిక వ్యతిరేక విధానాలను కొనసాగిస్తే రాబోయే ఎన్నికల్లో కార్మికులు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు కడారి రాములు, సిఐటియు నాయకులు అన్నల్ దాసు గణేష్, ఐఎన్టీయూసీ నాయకురాలు గొట్టే రుక్మిణి, కార్మిక నాయకులు చిట్యాల మధు తదితరులు పాల్గొన్నారు.





## విద్యార్థిని తీర్చిదిద్దిన రంగినేని ట్రస్ట్

**అభినందించిన జన విజ్ఞాన వేదిక..**

**బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల**

రాజన్న సిరిసిల్ల జిల్లాలో 2024-2025 విద్యా సంవత్సరపు పదవ తరగతి ఫలితాల్లో 568 మార్కులు సాధించిన పోతుగంటి మణికంఠను జన విజ్ఞాన వేదిక ఘనంగా సత్కరించింది. మణికంఠ పేద నేపథ్యం నుండి వచ్చి అత్యుత్తమ ఫలితాలు సాధించడం పట్ల జన విజ్ఞాన వేదిక హర్షం వ్యక్తం చేసింది. జిల్లా శాఖ తరపున మణికంఠను శాలువాతో సత్కరించి, నగదు పురస్కారాన్ని అందజేశారు. అంతేకాకుండా, అత్యంత నిరుపేద విద్యార్థిని గుర్తించి, ఒకటో తరగతి నుండి పదో తరగతి వరకు ఉచిత విద్య, భోజన సౌకర్యం కల్పించి మణికంఠను తీర్చిదిద్దిన రంగినేని ట్రస్ట్ సేవలను జన విజ్ఞాన వేదిక కొనియాడింది. ఈ సందర్భంగా రంగినేని ట్రస్ట్ గౌరవ అధ్యక్షులు రంగినేని మోహన్ రావు ని మరియు ట్రస్ట్ లో విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులందరినీ జన విజ్ఞాన వేదిక సభ్యులు అభినందించారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యవస్థాపక అధ్యక్షులు, రిటైర్డ్ ఎంఈఓ సి. రామరాజు మాట్లాడుతూ, పేద విద్యార్థులను ప్రోత్సహించడంలో రంగినేని ట్రస్ట్ చేస్తున్న కృషిని ప్రశంసించారు. జన విజ్ఞాన వేదిక రాష్ట్ర సభ్యులు సంపత్ రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి పారం లక్ష్మీనారాయణ, జిల్లా ఉపాధ్యక్షులు ద్యావనపెల్లి శ్రీహరి మరియు ఉపాధ్యాయ సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. పేదరికంలో ఉన్నప్పటికీ ప్రతిభ కనబరిచిన మణికంఠను ఆదర్శంగా తీసుకోవాలని వారు సూచించారు.



## ముస్తాబాద్ మండల టాపర్లకు కాంగ్రెస్ సత్కారం..

**బలగం టీవీ, ముస్తాబాద్**

ముస్తాబాద్ మండలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో చదివి అత్యున్నత మార్కులు సాధించి మండల టాపర్ గా నిలిచిన విద్యార్థులను కాంగ్రెస్ పార్టీ నాయకులు అభినందించడం జరిగింది. ఈ సంధర్భంగా కాంగ్రెస్ పార్టీ ముస్తాబాద్ మండల అధ్యక్షుడు ఏళ్ల బాల్ రెడ్డి మాట్లాడుతూ మీరు ఇలాగే చదివి ఉన్నత శిఖరాలను చేరాలని కోరారు. మారుమూల గ్రామంలో నుండి ఇంత మంచి మార్కులు పొందడం అభినందనీయమన్నారు. భవిష్యత్తులో మీకు ఎలాంటి అవసరం వచ్చినా అండగా కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్యూఐ నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు..

## వివిధ అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం..

**బలగం టీవీ, గంగాధర**



కరీంనగర్ జిల్లా గంగాధర మండలం మధురనగర్ గ్రామానికి కరీంనగర్ ఎంపీ కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి నిధుల నుండి 30 లక్షల రూపాయల నిధులతో సిసి రోడ్డు నిర్మాణం మరియు డ్రైనేజీ నిర్మాణం పనులను శనివారం రోజున ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి వైద రామానుజం, అసెంబ్లీ కన్వీనర్ పెరుక శ్రవణ్ కుమార్, మండల అధ్యక్షుడు పంజాల ప్రశాంత్, మాజీ మండలాధ్యక్షులు కోల అశోక్, జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షుడు నారాయణ, జిల్లా కౌన్సిల్ మెంబర్ సదాల భాస్కర్, జిల్లా చేనేత సెల్ కన్వీనర్ శ్రీపతి రాజేంద్రప్రసాద్, మండల ప్రధాన కార్యదర్శి రేండ్ల శ్రీనివాస్, బిజెపి నాయకులు హర్ష రాజు, ఆకుల మనోహర్, వడ్నాల రాజు, గాలిపల్లి శ్రీనివాస్, తాళ్ల రాజశేఖర్, దయ్యాల ప్రణయ్, బూత్ అధ్యక్షులు కడపల తిరుపతి, ముధం అనిల్, బొమ్మెన చంద్రశేఖర్, మహేష్, నరేష్, శ్రీనివాస్, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పాకిస్తాన్ క్రికెటర్ల ఇన్‌స్టా అకౌంట్లు బ్లాక్..!

**బలగం టీవి, హైదరాబాద్**



పాకిస్తాన్ మాజీ కెప్టెన్ బాబర్ ఆజంతో సహా అనేక మంది పాకిస్తాన్ క్రికెటర్ల ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలను భారత్‌తో బ్లాక్ చేశారు. జమ్మూ కశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఉగ్రదాడి తర్వాత కీలక చర్యలు తీసుకున్నారు. షాహీన్ అఫ్రిది, హసన్ అలీ, ఇమామ్ ఉల్ హక్, కెప్టెన్ మహ్మద్ రిజ్వాన్ అకౌంట్లను నిషేధించారు. భారత్ ఇప్పటికే ప్రముఖ పాకిస్తాన్ అథ్లెట్స్, క్రికెటర్లు, నటీనటులకు చెందిన యూట్యూబ్ చానెల్స్, ఇన్‌స్టా అకౌంట్లను బ్లాక్ చేసింది. ఒలింపిక్ ఛాంపియన్ జావెలిన్ త్రోయర్ అర్షద్ నదీమ్ ఇన్‌స్టాగ్రామ్ గురువారం బ్లాక్ అయ్యింది. తాజాగా పాకిస్తాన్ క్రికెటర్ల అకౌంట్లు సైతం బ్యాన్ అయ్యాయి. బాబర్, రిజ్వాన్‌తో సహా ఈ ప్రముఖ ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలను ఓపెన్ చేసేందుకు ప్రయత్నించగా.. ఈ అకౌంట్ భారత్‌లో అందుబాటులో లేదు' అనే సందేశాన్ని చూపిస్తున్నది. కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది.

ఏప్రిల్ 22న పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిలో 26 మంది మృతి చెందిన విషయం తెలిసిందే. మృతుల్లో పర్యాటకులే ఎక్కువగా ఉన్నారు. ఈ ఉగ్రవాద దాడి తర్వాత భారత ప్రభుత్వం అనేక కఠినమైన నిర్ణయాలు తీసుకుంది.



# సన్‌రైజర్స్ హైదరాబాద్ ప్లేఆఫ్ వెళ్లాలంటే..

**బలగం టీవి, హైదరాబాద్**

గుజరాత్ టైటాన్స్ చేతిలో సన్‌రైజర్స్ హైదరాబాద్ ఓడిపోవడంతో ఆ జట్టుకు ప్లేఆఫ్ ఆశలు మరింత క్లిష్టంగా మారాయి. హైదరాబాద్ ఇప్పటి వరకు ఆడిన పది మ్యాచుల్లో మూడు విజయాలు, ఏడు ఓటములతో ఆరు పాయింట్లతో పాయింట్ల పట్టికలో తొమ్మిదో స్థానంలో ఉన్నది. సన్‌రైజర్స్ ప్లేఆఫ్ రేసులో నిలువాలంటే తప్పనిసరిగా మిగతా నాలుగు మ్యాచుల్లో భారీ తేడాతో తప్పనిసరిగా గెలవాల్సిందే. అదే సమయంలో ఇతర జట్ల ఫలితాలపై సన్‌రైజర్స్ ఆధారపడాల్సి ఉంటుంది. మిగతా నాలుగు మ్యాచులు గెలిస్తే 14 పాయింట్లు ఉంటాయి. గత సీజన్‌లో ఆర్‌సీబీ సైతం ఇదే 14 పాయింట్లతో ప్లేఆఫ్ చేరుకోగలిగింది. ప్రస్తుతం ముంబయి, గుజరాత్, ఆర్‌సీబీ 14 పాయింట్లతో ఉన్నాయి. పంజాబ్ కింగ్స్ 13 పాయింట్లతో నాలుగోస్థానంలో ఉన్నది. ఇక సన్‌రైజర్స్ ప్లేఆఫ్ చేరుకోవాలంటే.. పంజాబ్ మిగతా అన్ని మ్యాచుల్లోనూ ఓడిపోవాల్సి ఉంటుంది.రెండోస్థానంలో ఉన్న గుజరాత్ సైతం ప్రత్యర్థి జట్టు చేతిలో భారీ తేడాతో ఓడిపోవాల్సి ఉంటుంది. ఢిల్లీ జట్టు పంజాబ్, గుజరాత్ జట్లను ఓడించాలి. లక్నో జట్టు పంజాబ్, గుజరాత్ జట్లను ఓడించాలి. బెంగళూరు రాయల్ చాలెంజర్స్ జట్టు సన్‌రైజర్స్‌పై ఓడిపోవాలి. కేకేఆర్ జట్టు సైతం నాలుగు మ్యాచుల్లో రెండింట్లో ఓడిపోవాల్సి ఉంటుంది. ఇవన్నీ సాధ్యమైతేనే సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు ప్లేఆఫ్‌కు వెళ్లేందుకు అవకాశం ఉంటుంది. ఇలా జరిగితే సన్‌రైజర్స్, లక్నో, గుజరాత్ జట్లు 14 పాయింట్లతో ఉంటాయి. సన్‌రైజర్స్ జట్టు మెరుగైన రన్‌రేట్ ఉంటే.. చివరి నాలుగు స్థానాల్లోనే నిలిచే ఛాన్స్ ఉంటుంది. అయితే ఇది అంత సులభం కాదు. అద్భుతం జరిగితే మాత్రమే ప్లేఆఫ్ చేరుతుంది.

## క్షమాపణ చెప్పిన విజయ్ దేవరకొండ

**బలగం టీవి, హైదరాబాద్**



నటుడు విజయ్ దేవరకొండ ఇటీవల రెట్రో సినిమా ప్రీరిలీజ్ ఈవెంట్‌లో చేసిన వ్యాఖ్యలు వివాదం చెలరేగింది. అయితే తాజాగా విజయ్ దేవరకొండ తాను చేసిన కామెంట్స్‌పై క్లారిటీ ఇచ్చారు. ఎవరినీ బాధపెట్టడం, వారి మనోభావాలు దెబ్బతీయడం తన ఉద్దేశం కాదని పేర్కొన్నారు. ఈ మేరకు ఎక్స్‌లో పోస్టు పెట్టారు. "నేను ఇటీవల రెట్రో' సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో చేసిన కామెంట్స్ వల్ల కొంతమంది మనోభావాలు దెబ్బతీన్నట్లు నా దృష్టికి వచ్చింది. వీటిపై నేను స్పష్టత ఇవ్వాలని అనుకుంటున్నాను. ఏ వర్గాన్నీ, ఏ తెగనూ బాధపెట్టడం, టార్గెట్ చేయడం నా ఉద్దేశం కాదు. ముఖ్యంగా నేను ఎంతో గౌరవించే, భారత్‌లో వారు అంతర్భాగమని భావించే షెడ్యూల్డ్ ట్రైబ్స్. మనం అందరం కలిసికట్టుగా ముందుకు సాగాలి, ఐక్యంగా నిలబడాలి అనే దాని గురించి మాట్లాడును. నేను ఏ సమూహంపై ఉద్దేశపూర్వకంగా ఎన్నడూ వివక్ష చూపలేదు. వారందరూ నా కుటుంబ సభ్యులు, నా అన్నదమ్ములు అని అనుకుంటాను." అని విజయ్ చెప్పుకొచ్చారు. "చారిత్రక, డిక్షనరీ దృష్టికోణంలోనే నేను ఆ పదాన్ని వాడాను. వందల ఏళ్ల క్రితం సమాజం, ప్రజలు గుంపులుగా వ్యవస్థీకృతమై ఉండేవాళ్లు అని నా ఉద్దేశం. అలాంటి సమయంలో రెండు వర్గాల మధ్య తరచూ ఘర్షణలు జరిగేవి. అంతేగానీ, ఇప్పుడున్న షెడ్యూల్ ట్రైబ్‌ని ఉద్దేశించి నేను కామెంట్స్? చేయలేదు. బ్రిటీష్ వారు భారత దేశాన్ని పాలించడం మొదలు పెట్టిన తర్వాత ఈ వర్గీకరణ జరిగింది" అని విజయ్ దేవరకొండ వివరణ ఇచ్చారు. "నా సందేశంలోని ఏదైనా భాగం తప్పుగా అర్థం చేసుకున్నా లేదా ఎవరైనా బాధపడి ఉంటే నేను విచారం వ్యక్తం చేస్తున్నాను. శాంతి, పురోగతి, ఐక్యత గురించి మాట్లాడటమే నా ఏకైక లక్ష్యం" అని విజయ్ వివరించారు.

# ఉత్కంఠ పోరులో ఆర్సీబీ విజయం

**బలగం టీవి, హైదరాబాద్**





ఐపీఎల్ 2025 సీజన్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ) మరో విజయాన్నందుకుంది. చెన్నై సూపర్ కింగ్స్‌తో శనివారం బెంగళూరు వేదికగా ఆఖరి బంతి వరకు ఉత్కంఠగా సాగిన మ్యాచ్‌లో ఆర్‌సీబీ 2 పరుగుల తేడాతో గెలుపొందింది. సస్పెన్స్ థ్రిల్లర్ సినిమాను తలపించిన ఈ మ్యాచ్‌లో ఆర్‌సీబీ గెలిచింది. దాంతో పాయింట్స్ టేబుల్‌లో అగ్రస్థానంలో నిలిచింది.

ఐందుగా బ్యాటింగ్ చేసిన ఆర్‌సీబీ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్లకు 213 పరుగుల భారీ స్కోర్ చేసింది. విరాట్ కోహ్లీ(33 బంతుల్లో 5 ఫోర్లు, 5 సిక్స్‌లతో 62), జాకోబ్ బెతెల్(33 బంతుల్లో 8 ఫోర్లు, 2 సిక్స్‌లతో 55) హాఫ్ సెంచరీలతో శుభారంభం అందించగా.. రొమారియో షెపర్డ్(14 బంతుల్లో 4 ఫోర్లు, 6 సిక్స్‌లతో 53 నాటౌట్) ఫాస్టెస్ట్ ఫిఫ్టీతో అదిరిపోయే ముగింపు అందించాడు. అతనికి ధాటికి సీఎస్‌కే చివరి 2 ఓవర్లలో 54 పరుగులు సమర్పించుకుంది. సీఎస్‌కే బౌలర్లలో మతీష పతీరణ(3/36) మూడు వికెట్లు తీయగా.. నూర్ అహ్మద్, సామ్ కరణ్ చెరో వికెట్ పడగొట్టారు. 3 ఓవర్లు బౌలింగ్ చేసిన ఖలీల్ అహ్మద్(0/65) ధారళంగా పరుగులు ఇచ్చుకున్నాడు.

అనంతరం సీఎస్‌కే నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్లకు 211 పరుగులు చేసి గెలుపొందింది. ఆయుష్ మాత్రే(48 బంతుల్లో 9 ఫోర్లు, 5 సిక్స్‌లతో 94) తృటిలో శతకం చేజార్చుకోగా.. రవీంద్ర జడేజా హాఫ్ సెంచరీతో రాణించాడు. ఆర్‌సీబీ బౌలర్లలో లుంగి ఎంగిడి(3/30) మూడు వికెట్లు తీయగా.. కృనాల్ పాండ్యా, యశ్ దయాల్ చెరో వికెట్ పడగొట్టారు.214 పరుగుల భారీ లక్ష్యఛేధనలో షేక్ రషీద్(14), సామ్ కరన్(5) విఫలమైనా.. ఆయుషే మాత్రే, జడేజా విధ్వంసకర బ్యాటింగ్‌తో చెలరేగారు. మూడో వికెట్‌కు 114 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు. ఓవైపు ఆయుషే మాత్రే సెంచరీకి చేరువవ్వగా.. మరోవైపు రవీంద్ర జడేజా హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. ఈ ఇద్దరూ ఇచ్చిన నాలుగు సునాయస క్యాచ్‌లను ఆర్‌సీబీ ఆటగాళ్లు వదిలేసారు. దాంతో సీఎస్‌కే విజయం లాంఛనమేనని అంతా అనుకున్నారు. కానీ లుంగి ఎంగిడి 17వ ఓవర్‌లో వరుసగా ఆయుష్ మాత్రే, డెవాల్డ్ బ్రేవిస్(0)లను పెవిలియన్ చేర్చి మ్యాచ్‌ను ఆర్‌సీబీ వైపు మలుపు తిప్పాడు.

## బోనీ కపూర్ ఇంట విషాదం

**బలగం టీవి, హైదరాబాద్**



ప్రముఖ నిర్మాత బోనీ కపూర్ ఇంట తీవ్ర విషాదం నెలకొంది. ఆయన తల్లి నిర్మల్ కపూర్ కన్నుమూశారు. వృద్ధాప్య సమస్యలతో ముంబైలోని కోకిలాబెన్ ధీరూభాయ్ అంబానీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. ఈ విషయాన్ని బోనీ కపూర్ సోషల్ మీడియా ద్వారా వెల్లడించారు. నిర్మల్ కపూర్‌కు నలుగురు సంతానం. ముగ్గురు కుమారులు బోనీ కపూర్, అనిల్ కపూర్ , సంజయ్ కపూర్, కుమార్తె రీనా కపూర్ ఉన్నారు. నిర్మల్ మరణ వార్త తెలుసుకున్న పలువురు బాలీవుడ్ ప్రముఖులు సంతాపం వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు తల్లి మరణంతో బోనీ కపూర్ తన కుమార్తెలు జాన్వీ కపూర్, ఖుషి కపూర్‌తో కలిసి ముంబైలోని అనిల్ కపూర్ నివాసానికి చేరుకున్నారు. తల్లి మరణంతో కపూర్ ఫ్యామిలీ శోకసంద్రంలో మునిగిపోయింది. నిర్మల్ కపూర్ 90వ పుట్టినరోజు వేడుకలను గత ఏడాది సెప్టెంబర్‌లో కుటుంబ సభ్యులు ఘనంగా నిర్వహించిన విషయం తెలిసిందే.

## 'హిట్3'కి రెండు రోజుల్లో రూ. 62 కోటు

**బలగం టీవి, హైదరాబాద్**




నేచురల్ స్టార్ నాని నటించిన తాజా చిత్రం 'హిట్-3' (హిట్ : ది థర్డ్ కేస్). దీనికి శైలేశ్ కొలను దర్శకుడు. ఈ నెల 1న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లు రాబడుతోంది. మొదటి రోజు వరల్డ్ వైడ్‌గా రూ. 43 కోట్ల గ్రాస్ వసూళ్లను సాధించిన ఈ చిత్రం.. రెండో రోజు కూడా మంచి వసూళ్లను రాబట్టింది. శుక్రవారం డీసెంట్ ఆక్యుపెన్సీతో థియేటర్లలో ప్రదర్శితమైన ఈ చిత్రం రెండో రోజే సునాయాసంగా రూ. 50 కోట్ల మార్క్‌ను దాటేసింది. శుక్రవారం ఒక్కరోజే ఈ సినిమా రూ. 19 కోట్ల గ్రాస్ వసూళ్లను సాధించినట్లు మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. దీంతో రెండు రోజుల్లోనే 'హిట్ 3' కలెక్షన్స్ ప్రపంచ వ్యాప్తంగా రూ. 62 కోట్ల (గ్రాస్)కు చేరాయి. "బాక్సాఫీస్ వద్ద అర్జున్ సర్కార్ వేట కొనసాగుతోంది" అంటూ చిత్ర బృందం ప్రత్యేక పోస్టర్‌ను విడుదల చేసింది. మరోవైపు టికెట్ బుకింగ్ యాప్ బుక్ మై షోలో కూడా ఈ చిత్రానికి విశేషమైన స్పందన లభిస్తోంది. మొదటి రోజు 2.70 లక్షల టికెట్లు అమ్ముడు పోగా, రెండో రోజు 2.06 లక్షల టికెట్లు విక్రయించినట్లు బుక్ మై షో తెలిపింది. ఇక, ఈ సినిమాలో నాని సరసన కథానాయికగా కేజీఎఫ్ బ్యూటీ శ్రీనిధి శెట్టి నటించారు. మిక్కీ జే మేయర్ సంగీతం అందించారు. యునానిమస్ ప్రొడక్షన్స్‌తో కలిసి వాల్ పోస్టర్ సినిమా బ్యానర్‌పై ప్రశాంతి తిపిర్నేని హిట్3ను భారీగా నిర్మించారు.



## అల్లు అర్జున్ కోసం ప్రముఖ ఫిట్‌నెస్ ట్రైనర్ లాయిడ్ స్టీవెన్స్

**బలగం టీవి, హైదరాబాద్**

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ తన తదుపరి చిత్రాన్ని కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ అట్లీ దర్శకత్వంలో చేయనున్న విషయం తెలిసిందే. ఇటీవలే ఈ ప్రాజెక్టుపై నిర్మాణ సంస్థ సన్ పిక్చర్స్ అధికారిక ప్రకటన కూడా విడుదల చేసింది. దాంతో ఈ మూవీ కోసం బన్నీ ప్రత్యేకంగా సన్నద్ధమవుతున్నారు. అల్లు అర్జున్ ఈ చిత్రంలో మూడు విభిన్న పాత్రల్లో కనిపించనున్నారని సమాచారం. అందుకు తగ్గట్టుగా తన శరీర ఆకృతిని మార్చుకునే పనిలో పడ్డారు. తాజా సమాచారం ప్రకారం, ప్రముఖ ఫిట్‌నెస్ ట్రైనర్ లాయిడ్ స్టీవెన్స్ ఈ సినిమా కోసం బన్నీకి శిక్షణ ఇవ్వనున్నారని తెలుస్తుంది. ఇక, స్టీవెన్స్‌కు టాలీవుడ్‌తో మంచి అనుబంధం ఉంది. గతంలో ఆయన తారక్, మహేశ్ బాబు వంటి స్టార్ హీరోలకు ఫిట్‌నెస్ ట్రైనింగ్ ఇచ్చారు. తాజాగా తాను ఐకాన్ స్టార్‌తో కలిసి పని చేయబోతున్నట్లు స్టీవెన్స్ వెల్లడించారు. ఈ విషయాన్ని ఆయన ఎక్స్ ద్వారా వెల్లడించారు. అల్లు అర్జున్‌తో కలిసి పనిచేయడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ఈ సందర్భంగా బన్నీతో కలిసి దిగిన ఓ ఫొటోను ఆయన పంచుకున్నారు. ఇప్పుడు స్టీవెన్స్ పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

## మధుసూదన్ పిల్లల బాధ్యత తీసుకుంటా : మంచు విష్ణు

**బలగం టీవి, హైదరాబాద్**

ఇటీవల ఉగ్రదాడిలో ఏపీ కావలికి చెందిన మధుసూదన్ అనే వ్యక్తి మరణించారు.తాజాగా మంచు విష్ణు ఆ కుటుంబాన్ని కలిసి పరామర్శించారు. దాడి జరిగిన తీరును మధుసూధన్ సతీమణి కామాక్షి, పిల్లలను అడిగి తెలుసుకున్నారు. మధుసూధన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం మంచు విష్ణు మాట్లాడుతూ.. పిల్లల బాధ్యతను తీసుకొని వారిని దత్తత తీసుకొని విద్యాభ్యాసానికి అండగా ఉంటాను అని తెలిపారు.